

(రచయిత)

# మనిషి కాటు

* రచన : మంతెన సూర్యనారాయణరాజు *

"మేస్టారూ! నమస్కారమండి." అన్నాడు కుర్రాడు సీరియస్‌గా పెయింటింగో వేస్తున్న డ్రాయింగు మేస్టారు సన్నిబాబుని. తన ఏకాగ్రతకు ఆటంకము కలిగినందుకు చీకాకుపడుతూ వెనుదిరిగి జూసాడు. లేతబుగ్గల పసివాడు. పట్టుమని పదమూడేళ్ళు ఉండవు. అమాయకముగా కనిపించాడు సన్నిబాబుకి. కుంచెకు రంగు అద్దుతూ "ఏం కావాలి?" అని అడిగాడు. ఆకలి అన్నట్టు పొట్ట చూపించాడు. జాలిగల సన్నిబాబు మనసు ఐస్ ముక్కలా కరిగి పోయింది.

ఫేంట్ బేక్ పాకెట్‌లోది 5 రూపాయి తీసి ఇచ్చి "వెళ్లి, టిఫిన్ తిను" అన్నాడు. ఆ కుర్రాడు ఆ రూపాయి జేబులో పెట్టుకుని సన్నిబాబునే జూస్తూ "ఏదైనా పని చెప్పండి. చేస్తాను" అన్నాడు.

"ఏం చేస్తావు నువ్వు, అయితే, ఆ ప్రక్క బోర్డు మీద పాత పెయింటింగును దీనితో నున్నగా గీకేసేయ్. మళ్ళీ కొత్త రంగు వేయాలి." అని చెప్పి దానికి కావాల్సిన వస్తువులు యిచ్చి 'ఇలా చెయ్యాల' ని ఒకసారి చేసి జూపించాడు.

ఆ కుర్రాడు పనిలో లీనమయ్యాడు. సన్నీ బ్రష్ ఆరిపోతే నీళ్ళలో తడిపి రంగులో ముంచి తన పని జూసుకొంటున్నాడు. సూర్యుడు నడి నెత్తిమీదకు వచ్చాడు. సన్నీ అతగాడి చేత టీ తెప్పించుకుని తాగాడు. దూరంగా తగిలించిన చొక్కా జేబులో సిగరెట్ పెట్టె తెమ్మని ఆ కుర్రాడికి చెప్పాడు. అతగాడు అగ్గిపెట్టె కూడా తెచ్చి యిచ్చాడు.

సన్నీ సిగరెట్ వెలిగించి. రెండు దమ్ములు లాగి కాస్త రిలాక్సై తన పనిలో లీనమయ్యాడు. టిఫిన్ తినొస్తానని చెప్పి ఆ కుర్రాడు హోటల్ వైపు వెళ్లిపోయాడు. ఈలోగా సన్నిబాబు అసిస్టెంటు రాబర్ట్ సైకిల్ దిగాడు. రాబర్ట్‌ని జూసి ఆరిన సిగరెట్ పారేస్తూ అతనితో "ఆవతలి వీధిలో బోర్డులు వ్రాసే పని ఎంతవరకూ వచ్చినట్టు?" అని అడిగాడు.

"చాలా వరకు అయిపోయినట్లే ననుకోండి. కాకపోతే ఆయన కలర్ లైట్ అయిపోయిందని అనుకున్న దానికన్నా పదిరూపాయిలు తగ్గించి ఇచ్చాడు" నసుగుతూ.

"నాన్సెన్స్! తను చెప్పిన కలర్ అదేగా. మళ్ళీ బాగో లేదనడమేమిటి? అక్కడ వర్కు సుబ్బారావుని పూర్తి చెయ్యమని చెప్పి, నువ్వెళ్లి షాపులో ఉన్న ఎడ్వర్టయిజ్‌మెంటు పని జూడు. నాలుగింటికల్లా నేనీ పని జూసుకు వచ్చేస్తా!" అని చెప్పి తన పనిలో మునిగిపోయాడు సన్నీ.

రెండున్నర గంటలు దాటింది. ఆ కుర్రాడు ఇంకా వస్తాడు, యింకా వస్తాడు. అనుకుంటుండగా అతడెంతకీ రాకపోవడముతో తానే వెళ్లి సిగరెట్ పెట్టె తియ్యబోయాడు. పొద్దున్న ఇంటిదగ్గర బయల్దేరినప్పుడు పెట్టుకొచ్చిన ఇరవైనోటు జేబులో కనిపించలేదు. కంగారుగా ఫేంటుజేబులో వెతికినా అక్కడా లేదు. "అరి పిడుగు! నాకే హేండిచ్చావురా! అవునులే అన్నం పెట్టిన ఇంటికి కన్నం వేసే

[illegible] ఏం చేస్తాం!" అనుకుని పనిలో మునిగాడు.

[illegible] కావస్తుండగా కొపమెరుగులు దిద్ది చేతులు తుడుచుక్కుని షర్టు వేసుక్కుని షాపు తాళం కప్ప కోసం వెతికాడు, అది కనిపించలేదు. తాళం కప్ప చాలా విలువైనది. షాపు యజమాని వచ్చి "ఏం సన్నిబాబూ! మా పని పూర్తి అయినట్టేనా ఇవిగో డబ్బులు" అంటూ రెండు పచ్చనోట్లు సన్నిబాబుకి అందించాడు. వాటిని అందుకున్నాడే గాని తాళం కప్ప గురించి అడిగితే ఏం సమాధానం చెప్పాలి అనుకుంటూండగా "సన్నిబాబుగారూ! తాళం వాకిప్పేయండి. నే వేసుకుంటా" అంటూ షాపు కెళ్ళాడు.

షాపు ఓనర్‌కి అసలు విషయం ఇప్పుడు చెప్పి తీరాలి. ముఖ మంతా చెమటలు పట్టేశాయి. ఎలాగైతే ధైర్యం తెచ్చుకుని "సారీసర్! నేను పనిచేసుకుంటుంటుగా ఒక కుర్రాడొచ్చాడు. ఆకలన్నాడని రూపాయి ఇచ్చాను. పని చేస్తానంటే ఈప్రక్క షాపు తాలూకు కలర్ గోకమన్నాను, ఒక సిగరెట్ తెమ్మంటే నా జేబులోది సిగరెట్ తీస్తూ దాంతో పాటు ఇరవైనోటు వెళ్ళిపోతూ తాళం కప్ప పట్టుకు పోయినట్టున్నాడు" అన్నాడు గొణుగుతూ సన్ని,

"అరెరె ఎంత పని జరిగిందండీ. అయినా అటువంటి దొంగవెధవల్ని ఎందుకు రానిచ్చారిక్కడికి? ఆ కప్ప అసలే ఫారిన్ దాయె! సరే మరో కప్ప తెస్తాను" అంటూ ఇంటి వైపుసాగి మరు పదినిమిషాల్లో తిరిగొచ్చాడు కప్పతో.

ఆ కప్పతో తనే తాళం వేసి "సర్లెండి. వ్రాయబోయే పోస్టులో తాళం కప్ప తాలూకు ఏభై విరగ్గోసు కుంటాను. అసలు ఇది ఇండియాదైతే మిమ్మల్ని ఇబ్బంది పెట్టకపోదును. కాని, ఇది ఫారిన్ కప్ప" అన్నాడు షాపు యజమాని. సన్నిబాబుకి వెంటనే ముఖం మాడిపోయింది.

ఆ కుర్రాడి లేత ముఖం. అమాయకత్వం తన కళ్ళల్లో తచ్చాడినట్టై అతగాడే ఎటు చూసినా తన అమాయకత్వం చూసి గేలి చేస్తూ నవ్వినట్టై మ్రాన్పడి పోయాడు. అచేతనంగా రేకుల్ సైకిల్ వద్దకు వెళ్ళి దాన్ని తొక్కుకుంటూ పోతున్నాడే గాని అతని మనస్సు మనస్సులో లేదు లంక మేత గోదారి ఈత కాకపోయినా, ఏదో పాడి చేద్దామని స్కూలుకి సెలవు పెట్టి ఈపని చేసినందుకు అయిన కవరం డెబ్బై రూపాయిలు.

ఏం మనుష్యులు వీళ్ళు పైగా కన్నిళ్ళతో మనిషిని కరిగించి శ్రమశక్తి నెత్తుటిలో జలకాలాడతారు. కనీసం చేసిన పనికి విశ్వాసమన్నా చూపక కాటు వేస్తుంటారు. అటు కుర్రవాడు అదే పని చేసాడు. ఇటు షాపు ఓనరూ డబ్బుతోటే తన కళను కొన్నాడు. చేయని నేరానికి రావలసిన దానిలో తెగ్గోస్తానన్నాడు. పాపిష్టి మనుష్యులు, పాపిష్టిలోకం, కాటువేసే ఇటువంటి మనుష్యులు ఉన్నతకాలం లోకం బాగుపడదు అనుకొని ఇల్లు జేరాడు. *


# కథాంజలి

(చక్కని కథల మాసపత్రిక)

| | | |
|---|---|---|
| విడిప్రతి | ... | వెల 1–00 |
| సంవత్సర చందా | ... | రూ. 25–00 |

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హెగ్గిన్‌బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

కథాంజలి

నెం. 10, మురుగేశ ముదలి వీది,

మదరాసు-600 079.